# 294.

పల్లవి:అడవి చెట్ల నడుమ - ఒక జెల్దరు వృక్షం వలె
పరిశుద్ధుల సమాజములో యేసు ప్రజ్వలించుచున్నాడు

అ॥ప॥:కీర్తింతున్ నా ప్రభుని - జీవకాలమెల్ల ప్రభుయేసుని
కృతజ్ఞతతో స్తుతించెదను

1. షారోను రోజాయనే - లోయ పద్మము ఆయనే
అతి పరిశుద్ధుడు ఆయనే - పదివేలలో అతి శ్రేష్టుడు ॥కీర్తిం॥

2. పరిమళతైలం నీ నామం - దాని వాసన వ్యాపించెగా
నింద శ్రమ సంకటములలో -నను సుగంధముగా చేయున్ ॥కీర్తిం॥

3. మనోవేదన సహించలేక - సిలువవైపు నే చూడగా
లేవనెత్తి నన్నెత్తుకొని - భయపడకుమని యంటివి ॥కీర్తిం॥

4. నా త్రోవకు దీపం నీవే - నా బ్రతుకుకు జీవం నీవే
నా సేవకు బలము నీవే - నా ఆత్మకాదరణ నీవే ॥కీర్తిం॥

5. ఘనమైన నా ప్రభువా - నీ రక్త ప్రభావమున
నా హృదయము కడిగితివి - నీకే నా స్తుతి ఘనత ॥కీర్తిం॥